టికెట్ నిర్ణయం అధిష్టానందే ..

ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి

వెంకటగిరి, జనవరి 23, ప్రభాతవార్త
వెంకటగిరి తెలుగుదేశం పార్టీ టికెట్‌ను ఎవరికి ఇస్తారు. అధిష్టానం నిర్ణయిస్తుందని ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేని కనుక తనకు కూడా ఇవ్వ వచ్చునని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను ఆశించిన మేరకే అధిష్టానం నిర్ణయం తీసుకోవచ్చుని భావిస్తున్నట్లు చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేని కారణంగా అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యే ఆనం రామానారాయణ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎంపిపి తనుజ రెడ్డి, ఎంపిడిఓ విజయలక్ష్మి, హౌసింగ్ డిఈ షబ్బీర్ అలీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుధాకర్, పెంచలయ్య, నాయకులు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సిఎం జగన్ నేడు తిరుపతి రాక

-జిల్లా యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు

తిరుపతి,జనవరి 23ప్రభాతవార్త:
తిరుపతిలోని తాజ్‌హోటల్‌లో నేడు జరగనున్న ఇండియాటుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలోపాల్గొనడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేటి సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా నేటి సాయంత్రం 4.30గంటలకు చేరుకుంటారు. కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన అనంతరం సాయంత్రం 5.30గంటలకు రేణిగుంట విమానాశ్రయం తిరుగుప్రయాణమవుతారు. గంటసమయం ముఖ్యమంత్రి తిరుపతిలో ఉంటారు. ఆయన పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుచానూరు వరకు ,హోటల్‌తాజ్ పరిసరాల్లో పూర్తి పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు. సిఎం పర్యటనతో అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి ఆదేశాలతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వ రరెడ్డి,తిరుపతి డిఎస్పీ సురేంద్రరెడ్డి,సిఐలు, ఎస్ఐలు భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

'రోజా' చుట్టూ ముళ్ళ కంచె..!?

ఒక్కొక్కరిగా గళం విప్పుతున్న అసమ్మతి నాయకులు

తిరుపతి, జనవరి 23 ప్రభాతవార్త నెట్‌వర్క్ :
ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మంత్రి ఆర్.కె.రోజా చుట్టూ ఆమె వ్యతిరేక వర్గం ఉచ్చు బిగిస్తోంది. నాలుగున్నర ఏళ్లుగా నియోజక వర్గంలో నివురు గప్పిన నిప్పులా వున్న అసమ్మతి,అసంతృప్తులు సెగలు కక్కడం ప్రారంభించాయి. మంత్రి వైఖరి కారణంగా కొన్నేళ్లుగా అణుచు కున్న అసంతృప్తిని వీరు బాహాటంగా వెళ్లగక్కు తున్నారు. చిత్తూరు, తిరుపతిలో మంగళవారంఒకేసారిమంత్రికివ్యతిరేకంగా గళం విప్పారు.జగనన్నముద్దు...రోజావద్దుఅని నియోజకవర్గంలో అంటున్నా రని ఆమెకు కాకుండా వేరొకరికి పార్టీటిక్కెట్ ఇస్తే గెలిపించుకుంటామని వడమాలపేట జడ్పిటిసి సభ్యుడుమురళీధర్‌రెడ్డిచిత్తూరులో స్పష్టం చేశారు. దళిత వర్గానికి చెందిన పుత్తూరు మునిసిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి తనకు మునిసిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానని రూ. 70 లక్షలు డిమాండ్ చేశారని, తాను మూడు విడతల్లో రూ. 40 లక్షలు ఇచ్చానని తిరుపతిలో బహిరంగంగా ఆరోపించారు.

ప్రతి మండలంలోనూ అసంతృప్తే...

ని యోజకవర్గంలోని వడమాలపేట,పుత్తూరు, నగరి, నిండ్ర, విజయపురం అయిదు మండలాల్లోనూ ముఖ్యమైననాయకులు మురళీ ధరరెడ్డి, డి.ఎన్.ఏలుమలై, కె.జె.కుమార్, రెడ్డివారిచక్రపాణిరెడ్డి, లక్ష్మీపతిరాజు నేతృత్వంలో వ్యతిరేక వర్గాలున్నాయి. గత ఎన్నికల్లో రోజా గెలుపునకువనిచేసిన వీరినిఎన్నికలనంతరం ఆమె పక్కన పెట్టా రు.నాయకులుతననుఆర్థికంగామోసంచేశారని,మండలాల్లో మెజార్టీ సాధించలేదని,ప్రజల్లోపట్టులేదనికారణాలు చెప్పారు.అయితే తన అన్నదమ్ములను ప్రోత్సహించడానికి, అవినీతికి అడ్డువస్తున్నామనే అక్కసుతో తమను దూరం పెట్టారని అసమ్మతి నాయకులు చెబుతు న్నారు. ముఖ్యంగా పుత్తూరులో బలమైన సెంగుంద మొదలియార్ సామాజిక వర్గానికి చెందిన డి.ఎన్.ఏలుమలై (అమ్ములు) మంత్రిని వ్యతిరేకించే వారిలోకీలకమైన వ్యక్తి. మాజీ మంత్రి చెంగారెడ్డి అనుచ రుడిగా దశాబ్దాల పాటు రాజకీయాల్లో వున్న ఆయనకు పుత్తూరులో పట్టు వుంది. నగరిలో కె.జె.కుమార్, ఆయన భార్య కె.జె.శాంతి ఇద్దరూమునిసిపల్‌ఛైర్మన్‌లుగా పనిచేశారు.పార్టీ కోసంచేసిన పోరాటాల్లో ఆయనపై టిడిపి హయాంలో పలు కేసులు నమోద య్యాయి. ఈయనకు నగరిలో ఒక ప్రత్యేక వర్గం వుంది. నిండ్రలో మాజీ మంత్రిరెడ్డివారి చెంగారెడ్డిఅన్న కుమారుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఆయన తమ్ముడు రెడ్డివారి భాస్కర్‌రెడ్డికి రావాల్సిన ఎంపిపి పదవిని ఆఖరి నిమిషంలో రోజా తనదైన శైలిలో అడ్డుకున్నారు. గతంలో నిండ్ర మండల జడ్పిటిసి సభ్యుడిగా చక్రపాణిరెడ్డి పనిచేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈయన వర్గం మనుషులున్నారు. విజయపురం మండలంలో లక్ష్మీపతిరాజుకు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎంపిపిపదవి ఇస్తామని చెప్పి... అనంతరం అనూహ్యంగా మొండిచెయ్యి చూపించారు. ఈపరిణామం క్షత్రియసామాజిక వర్గంలో అసం తృప్తికి దారితీసింది. వడమాలపేట మండలంలో 2014, 2019 ఎన్నికల్లో వరుసగా పార్టీకి మెజార్టీ రావడంలోకృషి చేసిన జడ్పిటిసి సభ్యుడు మురళీధర్‌రెడ్డి అసం తృప్తితో రగిలిపోతున్నారు.గతంలో ఆయన ఎంపిపిగా వున్నపుడు మండలంలో పార్టీపరంగా 'అంతానేనే' అనిముందుండేవారు. ఇపుడు ఆయన మా టలు చెల్లుబాటు కావడం లేదు. ఈ అసమ్మతి నాయకుల విషయంలో కొస మెరుపు ఏంటంటే వీరందరూ కూడా మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అనుచరులే.

అసమ్మతి నాయకులకు ప్రజల్లో బలం లేదు

తనను వ్యతిరేకించే అసమ్మతి నాయకులకు ప్రజల్లో బలంలేదని రోజా తన సన్నిహితుల వద్ద చెబుతారు. వీరిని పక్కన పెట్టిన తర్వాత జరిగిన మునిసిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ఈ నాయకుల సహాయం లేకుండానే మంత్రి రోజామెజార్టీసాధించడందానికి నిదర్శనమని ఆమె అనుకూలవర్గీయులు అంటున్నారు. ఈ నాయకులు తనతో వుండే కంటే దూరంగా వుంటేనే రాజకీయంగా తాను మరింత మెరుగైన ఫలితాలు సాధించగలనని,అందువల్ల తాను నియోజక వర్గం లో అసమ్మతి వున్నట్టు భావించడం లేదని పలు సందర్భాల్లో రోజా బహిరంగంగానే వ్యాఖ్యానించారు.

రోజా వద్దు - జగన్ ముద్దు ..!

మంత్రి రోజాపై జడ్పీటిసిల ఆగ్రహం

జడ్పీ సమావేశం అనంతరం
మంత్రి ఆర్‌కె రోజాపై ధ్వజమెత్తుతున్న జడ్పీటిసీలు

చిత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త:
మంత్రి ఆర్‌కె రోజాపై నగరి నియోజకవర్గ జడ్పీ టిసీలు జడ్పీ సమావేశంలో ఉగ్రరూపం దాల్చారు. నియోజకవర్గ పరిధిలోని జడ్పీటిస లపై మంత్రి ఆర్‌కె రోజా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. జడ్పీ సమా వేశభవనంలో ఛైర్మన్ గోవిందప్పశ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం జరిగిన జడ్పీ సమా వేశంలో నగరి నియోజకవర్గ పరిధిలోని జడ్పీటిసీలుమంత్రి ఆర్‌కె రోజాపై తీవ్రంగా విరుచు కుపడ్డారు. తాము జడ్పిటిసీలుగా ఎంపికై రెండున్నర ఏళ్ళు కావస్తుందని, అయితే ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలోని ఏఒక్క జడ్పీటిసీకి మండల పరిషత్ కార్యా లయంలో ప్రత్యేక గది కేటాయించలేదని విమర్శించారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీసిఇఓ ప్రభాకర్‌రెడ్డినిఈవిషయంపై పలుమార్లు విన్నవించి నప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. నియోజకవర్గ పరిధిలో మంత్రి ఆర్‌కె రోజా విజయం కోసం శ్రమించిన తమపై ఆమె ఇప్పుడు కక్షసాధిస్తోందని ఆరోపించారు. ప్రతి జడ్పీటిసీకి 25లక్షల మేరకు నిధులు కేటాయించి వారి మండల పరిధిలో అభివృద్ధి పనులు చేసుకోవడానికి జడ్పీ ఛైర్మన్ అంగీకరించారని అలాగే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సిఫార్సుతో జడ్పీ నుండిమరింత ఎక్కువ నిధులు మంజూరు చేయించుకొని మండలాలనుఅభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. అయితే మంత్రి రోజా జడ్పీటిసీ కోటా కింద మంజూరైన 25 లక్షల రూపాయల పనులకు సైతం ఇంజనీర్లతో ఎస్టి మేట్లు వేయించకుండా వారికి బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు.గతంలో తాము గెలిచినారాష్ట్రంలో అధికారంలో లేకపోవడంతో మండలాలకు ఒక్క పైసా నిధులు విడు దల కాలేదని, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో వున్నప్పటికీ మంత్రి ఆర్‌కె రోజా వ్యవహార శైలితో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఈ సారి ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోను నగరి నుండి ఆర్‌కె రోజాకు అభ్యర్థిత్వం కేటాయించవద్దని సిఎం జగన్మోహన్‌రెడ్డిని జడ్పీటిసీలు అ భ్యర్థిం చారు. జగన్మోహన్‌రెడ్డి కోసం తాము ఎందాకైనా వెళ్తామని, అయితే అందరి ఆమోదయోగ్య మైన వ్యక్తికి నగరి టిక్కెట్ ఇవ్వాలని వారు కోరారు. జడ్పీ సమావేశం అనంతరం వడమాల పేట జడ్పీటిసీ మురళీధర్‌రెడ్డి, నిండ్ర జడ్పీటిసీ మల్లీశ్వరీలు విలేకరులతో మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో జడ్పీటిసీలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు.

డబ్బు తీసుకుని పదవి ఇవ్వలేదు..!

మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం రూ.40లక్షలు తీసుకున్న మంత్రి రోజా

-పుత్తూరు 17వ వార్డుకౌన్సిలర్ భువనేశ్వరి ఆరోపణ

తిరుపతి,జనవరి 23ప్రభాతవార్త:
పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇప్పిస్తానని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తన వద్దనుండి 40లక్షలు రూపాయలు తీసుకున్నారని పుత్తూరు మున్సిపల్ కౌన్సిల్ 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక ఛైర్మన్ పదవి ఇవ్వకపోగా డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని ఆమె బలమైన ఆరోపణలు చేశారు.మంగళవారంతిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పుత్తూరు మున్సిపల్ కౌన్సిల్ 17వవార్డు కౌన్సిలర్‌భువనేశ్వరి మాట్లాడారు. పుత్తూరు మున్సి పల్ ఛైర్మన్ పదవి ఇస్తానని తనవద్దనుండి దశలవారీగా మంత్రి రోజా 40లక్షలు రూపాయలు తీసుకు న్నారని, నేటికీ ఆ పదవి ఇప్పించలేదని ఆరోపించారు. రెండున్నర సంవత్సరాల క్రిందట జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో దళితరిజర్వేషన్ వార్డుకావడంతో వార్డుప్రజలు తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నార న్నారు. ఆ తరువాత మున్సిపల్ ఛైర్మన్‌గా పదవికోసం మంత్రి రోజాను కలవడంతో 70లక్షలు రూపాయలు ఇచ్చుకోవాలన్నారు. అంత ఇవ్వలేమని చెప్పడంతో తన సోదరుడు కుమారస్వామి వద్దకెళ్ళి మాట్లాడాలని ఆమె సూచించారనఱ్ఱారు. కుమారస్వామిని కలవగా ఆయన అనుచరుడు సత్యను తన ఇంటివద్దకు పంపించగా మొదటిసారి 20లక్షలు రూపాయలు చెల్లించామన్నారు.ఆ తరువాత 7లక్షలు, 3లక్షలు, 10లక్షలు వరుసగా దశలవారీగా 40లక్షలు రూపాయలు ఇచ్చామన్నారు. అయితే పుత్తూరు మున్సిపల్ పరిధిలోని23వవార్డు కౌన్సిలర్‌గా ఎస్‌సి జనరల్ కేటగిరిలో గెలుపొందిన హరి అనేవ్యక్తిని ఛైర్మన్‌గా నియమించారన్నారు. ఇచ్చిన 40లక్షలు రూపాయలు విషయంగా తాను పలుమార్లు మంత్రిని కలసినా, ఆమె ఇంటిచుట్టూ తిరుగుతున్నా, చరవాణికి సమాచారం పంపినాస్పందించకపోవడంతో తిరుపతిలో మీడియాను కలసి తన ఆవేదన వెల్లడించాల్సి వచ్చిందన్నారు.తనకు జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చొరవతీసుకుని తన సొమ్ము తనకు తిరిగి ఇప్పించాలని ఆమె మీడియా ద్వారా భర్త సుబ్రమణ్యం, చరణ్, రఘువరన్,ప్రకాష్‌తో కలసి విజ్ఞప్తి చేశారు.

ప్రతి హామీ అమలు చేస్తాం

ఆడపడుచులకు ఆర్థిక భరోసా వైఎస్ఆర్ ఆసరా

జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

చిత్తూరు, జనదరి 23 ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసిఇచ్చినమాట నిలబెట్టుకున్నారని జడ్పీఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. జడ్పీ సమావేశభవనంలోమంగళవారం జడ్పీఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్య క్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రెడ్డప్ప, జాయింట్ కలెక్టర్‌శ్రీనివాసులు,జడ్పీసిఇఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.4,732 కోట్లతో ప్రతిపాదించిన జడ్పీ వార్షిక బడ్జెట్‌ను జడ్పీసర్వసభ్య సమావేశం ఆమో దించింది. ఈ సమావేశంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ 2019 సాధారణ ఎన్నికల నాటికి స్వయం సహాయక సంఘాల మహిళలకు తమ సంఘాల్లోని రుణాల నిల్వ మొత్తంను నాలుగు విడతల్లో తిరిగి చెల్లిస్తామని సిఎం హామీ ఇచ్చారని, వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా గత మూడు విడతల్లో రుణ మాఫీ చేశామన్నారు. జడ్పీ నిధులను పారదర్శకంగా కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.హంద్రీ-నీవా నీటిని కుప్పంకు అందిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం పూర్తి పారదర్శకతపాటిస్తోందన్నారు. జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో జిల్లా అగ్రస్థానంలో వుందని, జిల్లాను అగ్రగామిగా నిలపడానికి అధికారులు కలసికట్టుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సమావేశంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సంబంధిత అధికారులు వివరించారు. అలాగే సత్యవేడు పిహెచ్‌సిలోఅనస్థిషియాడాక్టర్‌ను నియమించాలని, రామచంద్రాపురం మండలంలో 90 రోజుల్లో ఇంటి పట్టాల మంజూరు కార్యక్రమంలో జాప్యం జరుగుతుదని, బంగారుపాళ్యం తుంబకుప్పంలో హౌసింగ్ కింద ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, బి.కొత్తకోట మండలం గట్టు గ్రామంలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సంబంధిత జడ్పీటిసీలు సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపీ రెడ్డప్పను జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్లు భూమిరెడ్డి ధనంజయరెడ్డి, రమ్యలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ ఛైర్మన్లు భూమిరెడ్డి ధనంజయరెడ్డి, రమ్యలు, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ శాంతి, జడ్పీ మహిళా స్థాయి సంఘ కమిటీ ఛైర్మన్ భారతి, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన అధికారులు, చిత్తూరు జిల్లా హౌసింగ్ పిడి పద్మనాభం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, జలవనరుల శాఖ ఎస్ఇ విజయకుమార్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఇ కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, పశుసంవర్థకశాఖ జెడి డాక్టర్ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చిత్తూరులో వైఎస్ఆర్ ఆసరా 4వ విడత మెగా చెక్కును మహిళలకు అందిస్తున్న ఎంపీ రెడ్డప్ప, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు.

ఇద్దరు దొంగలు అరెస్టు

సుమారు రూ. 46,93,500 విలువ గల బంగారం, వెండి స్వాధీనం

తిరుపతి క్రైం, జనవరి 23, ప్రభాతవార్త
తిరుపతి పరిసర ప్రాంతాలలో గత మూడు సంవత్సరాలుగా తప్పించుకొని చైన్ స్నాచ్చింగ్, ఆర్థిక నేరాలు చేస్తున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసుకుని సుమారు రూ. 46,93,500 విలువ గల 803 గ్రాములు బంగారం, 900 గ్రాముల వెండి ఆభరణములు, ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్, 4 కేజీల గంజాయి, ఒక హోండా డ్రీమ్ మోటార్ వెహికల్‌ను తిరుచానూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో తిరుపతి నగరంతో పటు జిల్లా వ్యాప్తంగా పలు దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ద్విచక్రవాహనాలను దొంగతనాలు చేసే ఇద్దరు గజ దొంగలన అరెస్టు చేసిన్నట్లు తెలిపారు. అనంతరం క్రైం అదనపు ఎస్పి విమలా కుమారి పర్యవేక్షణలో చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి యశ్వంత్ ఆధ్వర్యంలో తిరుచానూరు సిఐ శివప్రసాద్ రెడ్డి, ఎస్ఐ జగన్నాధ రెడ్డి, సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పరచి చైన్ స్నాచేర్ల కోసం విస్తృతంగా గాలిస్తుండగా, ముందస్తుగా రాబడిన పక్కా సమాచారం మేరకు మోస్ట్ వాంటెడ్ దొంగలు అయిన పాపాని క్రాంతి కుమార్ అలియాస్ క్రాంతి, అతనికి సహకించిన యమలం జ్ఞానేష్ కుమార్ అలియాస్ చంటిలను తిరుపతి - రేణిగుంట రోడ్డు 150 బైపాస్ రోడ్‌లోని వార్త క్రాస్, వద్ద మంగళవారం ఉదయం 9 గంటలకు అరెస్టు చేసారు.

9 మంది ఎస్ఐలకు ఇన్స్‌పెక్టర్లుగా పదోన్నతి

చిత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త:
జిల్లాలో 9 మంది ఎస్ఐలకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు యాదమరి ఎస్ఐ మునస్వామి, చిత్తూరు క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు, పూతలపట్టు ఎస్ఐ రామ్‌భూపాల్, చిత్తూరు టుటౌన్ ఎస్ఐ కె.నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ బి.మనోహర్, కార్వేటినగరం ఎస్ఐ కె.దస్తగిరి, డిటిసి ఎస్ఐ వి.రామకృష్ణయ్య, పుంగనూరు ఎస్ఐ ఎం.సుకుమార్, పాలసముద్రం ఎస్ఐ బి.ప్రసాద్‌లకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లుగా పదోన్నతులు లభించాయి. వీరికి త్వరలో పోస్టింగ్ ఉత్తర్వులు జారీ కానున్నాయి.

సమ్మె విరమించిన అంగన్‌వాడీలు

గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త
గూడూరులో అంగన్‌వాడి కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో మంగళవారం సమ్మె చేస్తున్న శిభిరం మధ్య నుండి ప్రదర్శనగా బయలుదేరి టవర్ క్లాక్ సెంటర్‌కు చేరుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. సమ్మెను విరమించి గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద అంగన్వఆడి కార్యకర్తలు, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు, సిపిఐ, సిఐటియు ఆటో యూనియన్, ఆశా వర్కర్లు, ఆర్టీసి నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ఈ విజయోత్సవ సంబరాల్లో పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కార్యదర్శి బిఎస్ ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడి కార్యకర్తలు డిమాండ్లు ప్రభుత్వం అంగీకరించడంతో సమ్మె విరమిస్తున్నామని, గత 42 రోజులుగా మేము చేస్తున్న పోరాటానికి మాకు మద్దతు తెలియజేసి వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టం శ్రావణి, శ్రీదేవి, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి ఎస్. సురేష్, సిపిఐ నాయకులు శశి కుమార్, బి. చంద్రయ్య, గుర్రం రమణయ్య, ఏ. ప్రసాద్, బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖునికి షోడషాభిషేకాలు

కిట కిటలాడిన సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగు తుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింత నలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు.
పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాల జిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్ర మణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆల యంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహిం చారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే, విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

కుమారస్వామి ఆలయాలకు పాటెత్తున్న భక్తులు:

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహి స్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ వెలసిన వినాయ కుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహి స్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో వైకాపాలో చేరిక

కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త

శాంతిపురం మండలం 64పెద్దూరుపంచాయతీ సోమాపురానికిత చెందిన సుమారు పదిహేను కుటుం బాలు తెదేపాను వీడి వైకాపాలో చేరారు. వీరు ఎమ్మెల్సీ,జిల్లా వైకాపాఅధ్యక్షుడుభరత్ సమక్షంలోపార్టీలో చేరగా ఆయన సాదర ంగా ఆహ్వానించారు.

శాంతిపురంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

శాంతిపురం, జనవరి 23 ప్రభాతవార్త

నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెదేపా నేతలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి, నాగరాజు, రమేష్, గోవిందరాజులు, అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ పాల్గొన్నారు.

ఓటుహక్కు ఎంతో కీలకం - మున్సిపల్ కమీషనర్ రాధిక

కుప్పంరూరల్, జనవరి 23 ప్రభాతవార్త

భారత ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఎంతో కీలకమని కుప్పం మున్సిపల్ కమీషనర్ కీలపట్టు రాధిక పేర్కొన్నారు. మంగళవారం కుప్పం బాలుర హైస్కూల్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్సీ భరత్‌చే ఆర్థికసాయం

కుప్పంరూరల్/శాంతిపురం/గుడుపల్లె, జనవరి 23 ప్రభాతవార్త

కుప్పం మండలంఅడవిబూదుగూరు పంచాయతీలో వెన్నెల అనే మహిళ మృతి చెందారు.శాంతిపురం మండలం పోడూరుకు చెందిన గోవిందమ్మ మృతి చెందారు. గుడుపల్లె మండలం గుండ్లసాగరంలో ఖమ్రున్ అనే మహిళ మృతి చెందారు. దీంతో ఎమ్మెల్సీ భరత్‌వారి మృతదేహాలకు నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం తనవంతుసాయంగా బాధిత కుటుంబాలకు పదివేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కన్వీనర్ దండపాణి, ఎంపిటిసి శేఖర్, సర్దార్, జివి రమేష్, అలీ, గోవిందన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

గుడుపల్లె, జనవరి 23 ప్రభాతవార్త

మండలంలోని గుండ్లసాగరంకు చెందిన ఖమ్రున్ అనే మహిళ విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లగా విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై ఆమె మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ భరత్, రెస్కోఛైర్మన్ సెంథిల్‌కుమార్‌లు పరామర్శించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులతో మాక్ పోలింగ్

పాలసముద్రం, జనవరి 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించి ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. మండల పరిధిలో తహసిల్దారు బాబు, ఎంపిడిఓ రామనాథరెడ్డి, ఎంఇఓ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ మాక్ పోలింగ్ కార్యక్రమం జరిగింది.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన

గుడిపాల, జనవరి 23 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకుమంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, ఎంపి డిఓ రాజశేఖర్‌రెడ్డి, ఎంఇఓ రామ్‌నాయక్‌లు పరిశీలించారు. ఎంఇఓ-2గణపతి,పిఆర్‌ఎఇజయచంద్రారెడ్డి,హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

జగనన్న ఆరోగ్య సద్వినియోగం

పెనుమూరు, జనవరి 23 ప్రభాతవార్త:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మారుమూల పల్లె ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉగ్రాణంపల్లి సర్పంచ్ ఐ.మురళికుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్రాణంపల్లిలో ఎంపిడిఓ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అనిల్, ఎఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో విలువలు పెంపునకు కృషి చేయాలి

- పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.జీవనజ్యోతి

చిత్తూరురూరల్, జనవరి 23 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో విలువలుపెంపొందించడానికిఅధ్యాపకులు కృషి చేయాలని పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.జీవనజ్యోతి తెలిపారు.పివికెయన్ ప్రభుత్వ కళాశా లలలో అధ్యాపకులకు కళాశాల విద్యాశాఖ, మహాత్మాగాంధీ శాంతి మరియు సుస్థిరాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యునెస్కో సౌజన్యంతో శిక్షణ కార్యక్రమంను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పివికెయన్ ప్రభుత్వకళాశాల నోడల్ రీసోర్స్ కేంద్ర పరిధిలోని కుప్పం, పలమనేరు, పాకాల,చిత్తూరు, వెదురుకుప్పం కళాశాలల అధ్యాపకులు, ఎన్‌ఆర్‌సి సమన్వయకర్త డా.పి.జయచంద్రుడు,రిసోర్స్ పర్సన్స్ రామమూర్తి, శ్రీనివాసులు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నేతాజీనే నిజమైన స్వాతంత్ర్య ఉద్యమనేత

పుంగనూరు, జనవరి 23, ప్రభాతవార్త:

దేశానికి కేవలం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ సాహసస్ఫూర్తి, పోరాట పటిమతోనే స్వాతంత్ర్యం లభించిందని బిజెవైఎం నాయకుడు మంజునాథ్ అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం పోరాటం వల్లనే వస్తుందని నమ్మిన చంద్రబోస్ వెనుక లక్షలాది మంది భారతీయులు నిలిచారన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్ పూల ప్రేమ్‌కుమార్, పట్టణాధ్యక్షుడుమఠం బాబు,ఉపాధ్యక్షుడుమహేశ్వర్,నాయ కులుమణి మొదలి, జగన్నాథ్,నర్సింహులు, శ్రీరాములు,పురుషోత్తం, మంజునాథ్, నాగరాజ,రంజిత్, బద్రి, నిరంజన్,చంద్రానాయక్,కార్య కర్తలు పాల్గొన్నారు.

సకాయ్ మార్షల్ ఆర్ట్స్‌లో నిదాయ్‌కు ప్రథమస్థానం

పుంగనూరు, జనవరి 23, ప్రభాతవార్త:

సకాయ్‌స్పోర్ట్స్‌మార్షల్‌ఆర్ట్స్‌విభాగంలోపట్టణానికి చెందిన నిదావుల్లా ప్రథమస్థానంలో నిలిచారని దేశం నాయకుడు సయ్యద్‌సుహేల్‌బాషా తెలిపారు. 24 రాష్ట్రాలనుంచి రెండువేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో నిదావుల్లా ప్రథమస్థానంలో నిలవడం పుంగనూరుకు గర్వకారణమన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

గంగాధర నెల్లూరు ప్రభాతవార్త:

నారాలోకేష్ గారి జన్మదిన వేడుకలను గంగాధర నెల్లూరు బస్టాండు కూడలిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ ఇంచార్జ్ డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా థామస్ మాట్లా డుతూ లోకేష్ రాష్ట్రఅభివృద్ధి కోసం ఆయురోగ్యలతో మరెన్నో జన్మదిన వేడుకలనుజరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్ నాయకులు దేవసుందరం,శ్రీధర్ యాదవ్,జ్యోతీశ్వర్ రెడ్డి,ప్రకాష్ నాయుడు,వెంకటేష్,జయశంకర్‌నాయుడు,గోపిలతో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటినుంచి నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు

కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గ స్థాయిఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను ఈనెల 24-25తేదీల మధ్య నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. కుప్పం మున్సిపల్, కుప్పం, శాంతిపురం,రామకుప్పం, గుడుపల్లె మండల స్థాయిలో ఎంపికైన యువతీయువకులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం జిల్లాస్థాయి జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

పంచాయతీకి చెందిన ట్రాక్టర్ చోరీ..పోలీసులకు ఫిర్యాదు

కుప్పంరూరల్, జనవరి 23 ప్రభాతవార్త

మండలంలోని మల్లానూరు పంచాయతీకి చెందినట్రాక్టర్ చోరీకి గురైనట్లు కార్య దర్శి రమ్యలక్ష్మి మంగళవారంపోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల22వతేది రాత్రి ట్రాక్టర్‌ను నిలిపిఉంచారన్నారు. మంగళవారం ఉదయం ట్రాక్టర్ డ్రైవర్ రాజ్‌కుమార్ వెళ్లి చూడగా ట్రాక్టర్ కన్పించలేదన్నారు. దీంతో చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి తెలిపారు.

భరతజాతి మరువని మహనీయుడు నేతాజీ - మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త

భరతజాతి మరువని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు.మంగళవారం నేతాజీ జయంతిని కుప్పంలోఘనంగా నిర్వహించారు.కమీషనర్‌రాధిక,కౌన్సిలర్లు రంగయ్య, సయ్యద్ అలీ, గణపతి, నాగరాజు, అరవింద్, ఆంజనేయ గుడి ఛైర్మన్ కుమరేష్, కో కన్వీనర్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రారంభంకు సిద్ధమైన వన్నియకులక్షత్రియ భవనంను పరిశీలించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

లెప్రసీపై భయం వద్దు

సదుం,జనవరి23ప్రభాతవార్త

లెప్రసీ అనే వ్యాధిని చూసి ఎవరూ భయపడవలసిన పని లేదని డివిజనల్ పారామెడికల్ ఆఫీసర్ దేవదాసుఅన్నారు.మంగళవారం స్థానిక కమ్యూనిటీ వైద్యశా లలో పలువురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతమసిబ్బంది60మంది అనుమానిత కేసులను గుర్తించినట్లు చెప్పారు. ఎవరికైనాశరీరంమీదస్పర్శలేనిమచ్చలున్నట్లయితే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించాలనితెలిపారు.కార్యక్రమంలోఆరోగ్యపర్యవేక్షకసిబ్బంది ఉదయ్ భాస్కర్, నీలకంఠ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మనీషా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలింగ్‌పై అవగాహన

సదుం,జనవరి23ప్రభాతవార్త

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోమంగళవారం తహశీల్దారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో9,10 వతరగతివిద్యార్థులకు మాక్‌పోలింగ్‌పై అవగాహనా కల్పించారు. ఎన్నికలలో ఏవిధంగాఓటువేయాలి ఎలా నడచుకోవాలిఅనే విషయాలను వివ రించారు. విద్యార్థుల చేత ఓట్లు వేయించారు.కార్ య్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులుసుబ్రమణ్యం,జయకుమార్‌రెడ్డి,ఎంఈఓదామోదర, ఉపాధ్యాయులు యుగంధర్,అమరనాథ్, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

కల్లూరు,జనవరి23ప్రభాతవార్త

ఉచిత పశువైద్యశిబిరాలనురైతులు పశు పోషకలు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారిశ్రీహరి అన్నారు.మంగళవారం పులిచెర్ల మండలం పోశంవారిపల్లెలో మైక్రోవాటర్‌షెడ్‌ఆధ్వర్యంలోఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో పశువైద్య సిబ్బందిహరి,గిరి,రఘున,నూరుల్లా,గ్రామానికి చెందిన జయచంద్రారెడ్డి, రవింద్రరెడ్డి, సుబ్బారెడ్డి ప్రభాకరరెడ్డి, చరిత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చౌడేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

అనారోగ్యంతో చికిత్సచేయించుకొన్న వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నందించారు.ఆమిని గుంటకు చెంది నపూలప్రకాష్‌వెన్నెముకఆపరేషన్‌చేయించు కొన్నాడు. ఆయనకుముఖ్యమంత్రిసహాయనిధి ద్వారారూ. 55వేలు వైకాపాప్రధాన కార్యదర్శిపెద్దిరెడ్డి,మంత్రి వ్యక్తిగత కార్య దర్శి మునితు కారాంలు బాధితునికి చెక్కునందించారు. ఎంపిపి గాజుల రామ్మూర్తి, వైకాపా మండలా ధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, ఉపాధ్యక్షులు నంసింహులుయాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛేర్మన్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపిపి శ్రీరామ్‌రెడ్డిప్రకాష్, ఎంపిడిఓ సుధాకర్, సర్పంచు శ్రీరామ్‌భరత్‌వరుణ్, బోయకొం దరఘు,జంగాలపల్లి రమణ, లక్ష్మీనంసయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేయించండి : నర్వోత్తమరెడ్డి

చౌడేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని ఐకెపి ఎపిఎం నర్వోత్తమరెడ్డి కోరారు. స్థానిక ఐకెపి భవనంలో ఎస్‌హెచ్‌జి ఇసిలకు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. డిఎంజి రేఖ, సిసిలు మునిరత్నం, నూర్ మహమ్మద్, మల్లీశ్వరీ, వెంకటపతి, ఇసిసభ్యులు భార్గవి, లక్ష్మీదేవి, కల్పన, ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

చౌడేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

కడుపునొప్పితాళలేక వివాహిత ఆత్మహత్య పాల్పడ్డ ఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటుచేసుకొంది. ఎఎస్ఐ వాసుకథనంమేరకు.. చారాల పంచాయతీ కురపల్లికి చెందిన గిరి భార్య నీలవేణి(42)కూలీ పనులు చేసుకొంటూ జీవిస్తోంది. గత కొంత కాలంగా కడుపునొప్పితో ఆమె బాధ పడుతుండేది. దీంతో ఇంట్లో వున్న పురుగులమందుతాగింది. అపస్మారకస్థితిలోవున్నఆమెనుమదనపల్లిఆసుపత్రికి తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త గిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అక్కడికే తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

తడ, జనవరి 23 ప్రభాతవార్త

తడ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ఢీకొని ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తడ రైల్వే స్టేషన్ దక్షిణం వైపు ఒకటో నంబర్ ప్లాట్‌ఫారం నుంచి రెండో నంబర్ ప్లాట్‌ఫారంకు వెళ్లడానికి రైలుపట్టాలు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని బనారస్ నుంచి రామేశ్వరం వెళ్లే రైలు ఢీకొంది. ఈ ఘటనలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతనికి సుమారు 35-40 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలుస్తోంది. మృతుడు నలుపు రంగు జీన్స్‌ప్యాంటు, నలుపు రంగు, పింక్‌కలర్ చిన్న గళ్లపొడవు చేతుల చొక్కా ధరించి ఉన్నాడు. అతని వద్ద హెచ్‌పి కంపెనీ లాప్‌టాప్ బ్యాగు ఉందని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సూళ్లూరుపేట జీఆర్‌పిఓపి ఇన్‌ఛార్జ్ ఎస్ఐ కె.కొండపనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు ఆదర్శం

కోట, జనవరి 23 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసినివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ హెచ్‌ఓడి డాక్టర్ సిహెచ్‌ఆర్ విక్రమ్‌కుమార్, డాక్టర్ పి.శ్రీహరిరెడ్డి, అక్బర్ హుస్సేన్, డాక్టర్ వై.అశోక్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

కోట, జనవరి 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కోటలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు డాక్టర్ సారంగం రమేష్‌బాబు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరిష్, బిజెపి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

కోట, జనవరి 23 ప్రభాతవార్త

డిమాండ్ల సాధనకు 42 రోజులుగా అంగన్‌వాడీల నిరవధిక సమ్మె అనంతరం మంగళవారం నుంచి విధుల్లోకి హాజరయ్యారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సుమారు 400 మంది విధుల్లోకి హాజరైనట్లు సూపర్‌వైజర్ కవిత తెలిపారు.

నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు తీయిస్తా

వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

వెంకటగిరి, జనవరి 23, ప్రభాతవార్త

నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు తీయిస్తానని వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం ఎనిమిదో వార్డు ఎన్జీవో కాలనీలో ఆయన మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. వెంకటగిరిలో తన తల్లిదండ్రులు జనార్దన్ రెడ్డి రాజ్యలక్ష్మి చేసిన అభివృద్ధి తప్ప ఇంకెవరూ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ బాలయ్య, ఉమామహేశ్వరి, కౌన్సిలర్లు కళ్యాణి, వాయిద, పూజారి లక్ష్మి, శంకరయ్య, మాడ జానకిరామయ్య, శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాత, నాన్నకు తగ్గ నేత నారా లోకేష్

మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు

వెంకటగిరి, జనవరి 23, ప్రభాతవార్త

దివంగత ఎన్టీఆర్ మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడుకు తగ్గ తనయుడు నారా లోకేష్ అని మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు తెలిపారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా వెంకటగిరిలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వర రావు, నాయకులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

వెంకటగిరి, జనవరి 23, ప్రభాతవార్త

లైసెన్సు లేకుండా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తే చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని గూడూరు ఏడిఏ గోపినాయక్ హెచ్చరించారు. వెంకటగిరిలోని ఎరువుల దుకాణాలను స్థానిక ఏడిఏ నాగార్జునసాగర్‌తో కలిసి ఆయన దుకాణాలను తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని చెప్పారు. ఏవో సుజాత తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

సమ్మె విరమించి విధుల్లో చేరిన అంగన్‌వాడి సిబ్బంది

సిడిపిఓ శంషాద్ బేగం

వెంకటగిరి, జనవరి 23, ప్రభాతవార్త

సమ్మెను విరమించి అంగన్‌వాడి సిబ్బంది విధుల్లో చేరినట్లు సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సిబ్బంది డిమాండ్లను అంగీకరించడంతో వారు సమ్మెను విరమించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో తెరిచే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

మహిళల అభ్యున్నతికి సిఎం పెద్దపీట

నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

బాలాయపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతికి సిఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. నాలుగో విడత ఆసరా పథకం నిధుల విడుదల సందర్భంగా ఆయన పొదుపు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలుగా డ్వాక్రా సంఘం బాకీలను రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జెసి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, నాయకులు దశరథరామిరెడ్డి, మల్లిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లాంలో ఎంఎల్‌సి మేరిగ పర్యటన

మల్లాం (చిట్టమూరు), జనవరి 23 ప్రభాతవార్త

చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలో సోమవారం ఎంఎల్‌సి, ప్రభుత్వ చీఫ్ విప్, గూడూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ మేరిగ మురళి పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీ ట్రేడ్ యూనియన్ సభ్యులు చెన్నారెడ్డి బాబురెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ మాజీ ఛైర్మన్ చిల్లకూరు కోదండరామిరెడ్డి తండ్రి వేణురెడ్డి తదితరులను పరామర్శించి పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. అలాగే కీర్తిశేషులు ప్రకాష్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన చుట్టి రవి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. మేరిగ మురళి వెంట వైసీపీ గూడూరు 24వ సొసైటీ ఛైర్మన్ అట్ల శ్రీనివాస్, రాష్ట్ర యువత జనరల్ సెక్రటరి కొండూరు సునీల్‌రెడ్డి, ఎంపిపి బూదూరు గురవయ్య, కొట్టు అశోక్, సర్పంచ్ వెంకటేశ్వర్లు,దయాకర్‌యాదవ్‌తోపాటుచిట్టమూరుమండల వైసీపీ సీనియర్‌నాయకులుసోమయాజులపల్లి రాఘవేంద్రరావు, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, వంకా రమణయ్య ఉన్నారు. అంతకుముందుమేరిగమురళిమల్లాంలోనిప్రధానరహదారులవెంబడిఉనదుకాణదారు లతో ముచ్చటించారు.

ఆర్‌బికె ఎరువుల గోదాములు తనిఖీ

చిట్టమూరు, జనవరి 23 ప్రభాతవార్త

చిట్టమూరు మండలం గునపాడు, గునపాటిపాలెం, మెట్టు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉన్న ఎరువుల గోదాములను నాయుడుపేట ఎడిఏ ఉమా పర్యవేక్షించి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న ఎరువుల వివరాలు, అమ్మకాల తేదాను గమనించారు. రైతు భరోసా కేంద్రాల్లోని వివిఎలు అందరూవిక్రయించిన ఎరువులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు జమ చేయాలని సూచించారు. అనంతరం మెట్టు గ్రామంలో పంట నమోదుకు సంబంధించిన సర్వే నంబర్లను సూపర్‌చెక్‌లో భాగంగా రైతులను అడిగి తెలుసుకున్నారు.

నాయుడుపేటలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నాయుడుపేట, జనవరి 23 ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర చేపట్టి యువకులను ఉత్తేజ పరిచి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించిన వ్యక్తి నారా లోకేష్ అని సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళ వారం నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద టిడిపి పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో నెలవల సుబ్రహ్మణ్యం, ఎఎంసి మాజీ ఛైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప

ఓటర్ల తుది జాబితా ప్రకటన

-నియోజవకర్గంలో మహిళ ఓటర్లే ఎక్కువ

.శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎన్నికలు సంఘం ఓటర్ల జాబితాపై పూర్తి కరసత్తుచేసి తుది జాబితాలను విడుదల చేసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం-168లో మొత్తం 293 పోలింగ్ కేంద్రాలు ఉండగా నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట ప్రాంతాల్లో మొత్తం 2,43,197లక్షలు మంది ఉన్నారు. వీరిలో పురుషులు 1,17,635మంది ఉండగా, మహిళలు 1,25,546, ఇతరులు 16మంది ఉన్నట్లు ప్రకటించారు. కాగ సర్వీస్ ఓటర్లు(మిలిటరీలో పనిచేసేవాళ్ళు) 95మంది ఉండగా వీరిలో ఓ మహిళ ఉంది. ఇక ఓవర్సీస్ ఓటర్లు(విదేశాల్లో ఉన్నవారి ఓటర్లు) 21 మంది ఉండగా వీరిలో ఇద్దరు మహిళలు, 19మంది పురుషుల ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో శ్రీకాళహస్తి రూరల్ పరిధిలో మొత్తం 43,805మంది ఉండగా వీరిలో పురుషులు 21,368, మహిళలు 22,437మంది ఉండగా, అర్బన్ పరిధిలో మొత్తం 62,687 మంది ఉండగా వీరిలో పురుషలు 30,204మంది, మహిళలు 32,477మంది, ఇతరులు 6 మంది ఓటర్లు ఉన్నారు. రేణిగుంటలో మొత్తం 60,577మంది ఉండగా వీరిలో పురుషులు 29,135మంది, మహిళా ఓటర్లు 31,439, ఇతరులు 3 ఉన్నారు. ఏర్పేడు మండలంలో మొత్తం 43,484మంది ఉండగా వీరిలో పురుషలు 21,131మంది, మహిళలు 22,346మంది, ఇతరులు 7మంది ఉన్నారు. తొట్టంబేడు మండలంలో మొత్తం 32,644 ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 15,797మంది, మహిళలు 16,847మంది ఉన్నారన్నారు.

పట్టణ అధ్యక్షుని ఆధ్వర్యంలో అన్నదానం

శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మ దినవేడుకలను నిర్వహించారు. నియోజకవర్గ ఇన్ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి 200మందికి ట్రైసైకిళ్ళు పంపిణీచేశారు. పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి దేవస్థానం వద్ద బొజ్జలరిషితారెడ్డి సమక్షంలో 501 కొబ్బరికాయలు కొట్టి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చక్రాల.ఉష, మిన్నల్‌రవి, సుబ్రమణ్యం, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌కు అంబేద్కర్ ప్రతిభా పురస్కారం

.శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త

ఊరందూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కూనాటి సురేష్‌కు ఎంఎలెసి కె.లక్ష్మణ్‌రావు తల్లిదండ్రులు చేతులుమీదుగా ఏర్పాటు చేసిన కెవిఆర్ మరియు జయలక్ష్మి విద్యాసేవా సంస్థ ద్వారా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రతిభా పురస్కారం అందించనున్నారు. రాష్ట్ర స్థాయిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను ఈ అవార్డుకు ఎంపికచేశారు. తిరుపతి జిల్లా నుంచి ఎన్నికైన ఏకైక వ్యక్తిగా సురేష్ నిలిచారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75వ సంవత్సరంలోనికి అడుగిడిన సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రతిభా పురస్కారంను అందించడానికి సురేష్‌ను ఎన్నుకున్నారు. ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం రోజున గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే ప్రతిభా పురస్కార మహోత్సవంలో ఈ అవార్డును అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా పలువురు సురేష్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పుత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త :

నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు బి.ఎస్.హరి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ద్రౌపది గుడి ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు డి.ఎస్.గణేష్, మునిసిపల్ మాజీ ఛైర్మన్ యుగంధర్‌లుమాట్లాడుతూ లోకేష్ మంచి విజన్ వున్న నాయకుడని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్మన్ కరుణాకరన్, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షుడు మాధవనాయుడు, ఇంకా నాయకులు శ్రీరామ్, అదుసుమిల్లి నవీన్, నబీ మస్తాన్, ఏలుమలైరెడ్డి, కేశవాచ్చారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్‌పై అవగాహన

వడమాలపేట, జనవరి 23 ప్రభాతవార్త:

ఎన్నికల పోలింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని వడమాలపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. పోలింగ్‌స్టేషన్ 11లో 9,10వ తరగతి విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, గ్రామాల్లోని నిరక్ష రాస్యులుగా ఉన్న ఓటర్లకు ఓటు వేసే విధానాని తెలియజేయాలని, వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏవో శేఖర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సీనియర్ త్రో బాల్ జిల్లా జట్టు ఎంపిక

తిరుపతి క్రీడా, జనవరి 23, ప్రభాతవార్త

తిరుపతి కేంబ్రిడ్జి స్కూల్ నందు సంయుక్త చిత్తూరు జిల్లా బాలబాలికల సీనియర్ త్రో బాల్ జిల్లా జట్టుని ఈ నెల 25న కేంబ్రిడ్జి స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతి నందు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుంది. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు బర్త్ సర్టిఫికేట్ తీసుకుని రావాలని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 26న బయలుదేరి 27 నుండి 28 వరకు అనంతపురంలో జరుగు రాష్ట్ర స్థాయి సీనియర్ త్రో బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటుందన్నారు. జిల్లా జట్టు ఎంపిక పిఈటి మురళి ఆధ్వర్యంలో జరుగుతుందని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ తెలిపారు.

కోరమండల్ ఫుట్బాల్ క్లబ్‌ల చాంపియన్షిప్‌ని

సాధించిన జిల్లా సీనియర్ ఫుట్ బాల్ టీం

తిరుపతి మహిళావర్సిటీ, జనవరి 23, ప్రభాతవార్త

తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మూడు జిల్లాల స్థాయిలో జరిగిన కోరమండల్ ఫుట్బాల్ క్లబ్బుల ఛాంపియన్షిప్‌ని తిరుపతి జిల్లాకు చెందిన సీనియర్ ఫుట్బాల్ టీం సాధించడం జరిగింది. వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. దీనికి సంబంధించిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా క్రీడా అధికారి సయ్యద్ సాహెబ్ గౌరవ అతిథులుగా తిరుపతి ఒలింబికా స్టేషన్ అధ్యక్షులు వై. ప్రవీణ్ కార్యదర్శి శ్రీధర్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ డైనమాస్ ఫుడ్ బాల్ క్లబ్ చొరవ తీసుకొని తిరుపతి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సహకారంతో మంచి ఫుట్బాల్ క్రీడాకారుల్ని తయారు చేయడం అభినందనీయమని వారు సాధించిన విజయంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి ఏ. రెడ్డప్ప, కోచ్ వినోద్ బివి రమణ చంద్రారెడ్డి, మునయ్య, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి రోజా పరామర్శ

విజయపురం, జనవరి 23 ప్రభాతవార్త :

మండలంలో కె.వి.పురం దళితవాడలో ఇటీవల మృతి చెందిన వార్డు సభ్యుడు కుమార్ కుటుంబాన్ని, మహారాజపురం దళితవాడలో ప్రకాశ్ కుటుంబాన్ని మంగళవారం మంత్రి రోజా పరామర్శించారు. అనంతరం కాళికాపురం శ్మశానం పరిశీలించి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మంజు బాలాజీ, మాజీ నగరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోవర్ధన్‌నాయుడు, మండల వైసిపి అధ్యక్షుడు గోపినాథ్, నాయకులు అరుణాచలం, రమేష్‌రెడ్డి, బాలకృష్ణనాయుడు, పాండ్యన్, కార్తీక్, హరి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం .. చెవిరెడ్డికి ఘన స్వాగతం

చంద్రగిరి, జనవరి 23 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ప్రజల నుండి అడుగడుగున ఘన స్వాగతం లభిస్తున్నది. స్థానిక పాతపేట రెడ్డివీధి, ముకుందవీధి, దిగువవీధి, శ్రీమూలస్థాన ఎల్లమ్మ గుడివీధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయంపై సవివరంగా ముద్రించిన బుక్‌లెట్‌ను అందించారు. మీ కుటుంబానికి జగనన్న చేసిన సాయాన్ని గుర్తుంచుకుని ఆలయనను మరో సిఎంను చేయడానికి 2024 వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మా అన్నయ్య ప్రస్తుత తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

చంద్రగిరి, జనవరి 23 ప్రభాతవార్త:

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దిన వేడుకలను టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద తమ యువనేత లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని పునుపుమయంతో పందిరివేసి తమ నాయకుడి ఫోటో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షల నడుమ కేక్ కట్ చేశారు. భాణా సంఘా పేళుళ్ళతో లోకేష్ జిందాబాద్‌లతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగు సుధ, కొండూరు ప్రవీణ్ రాయల్, శివకోటి రెడ్డి, రమేష్ రెడ్డి, లోకానంద నాయుడు, సక్కుర్ ధనంజయ రెడ్డి, ఏజి పల్లి బాల, గౌష్‌బాషా, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, కన్నయ్య నాయుడు, శానంబట్ల తులసి రెడ్డి, లంకెళ్ళ లలిత, సునీత, రాధ, అమ్ములు, భూలక్ష్మి, మండలం లోకేష్ రాయల్, ప్రభాకర్ నాయుడు, సునీల్, సజ్జా పురుషోత్తం నాయుడు, ఉమాపతి రెడ్డి, బెల్లం కొండ రమేష్ రాయల్, నాయుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రషాభివృద్ధి

టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 23 ప్రభాతవార్త:

టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందగలదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రామచంద్రాపురం కూడలిలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు నాయకుల మధ్యన సంబరాలు చేసుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్దన్ చౌదరి, కోరా హరిప్రసాద్, కొట్టే నరశింహారెడ్డి, ఉమాపతి నాయుడు, సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు, మునిరామిరెడ్డి, విజయకుమార్ రెడ్డి, ధనంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఔషధాల తయారీపై విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు

డాక్టర్ యం.నిరంజన్‌బాబు

రామచంద్రాపురం, జనవరి 23 ప్రభాతవార్త:

ఔషధాల తయారీపై ఫార్మశీ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు అవసరమని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.నిరంజన్‌బాబు అన్నారు. మంగళవారం వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాలలో యుఎస్ఏకు చెందిన బోగార్ లేబరేటరీస్‌తో సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడంపై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందంతో అధ్యాపకులకు, విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, సాంకేతికత వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రపంచంలోని ఔషధ రంగంలో నూతన ఒరవడి సృష్టించడానికి ఈ పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోగార్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబు, ఎస్వీయు రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట్రావు, కళాశాల అకడమిక్ డైరెక్టర్ శరవణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మపాళెంలో ఆరోగ్య సురక్ష

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 23 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిమండలం అమ్మపాళెం గ్రామంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ వ్యవసాయమార్కెటింగ్ కమిటి అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి సారధ్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ అందరిని ఆర్థికంగా ఆదుకుంటూ పరిపాలన సాగిస్తున్నారని వివరించారు.నవరత్నాలతో అభివృద్ధికి పాటుపడుతున్న జగనన్న ప్రతి ఒక కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనుటకు విన్నూత్న పథకాలు రూపొందించి అందించారన్నారు. రైతులను ఆదుకొనుటకు,మద్దతు ధరలు కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు.ప్రతి కుటుంబానికి ఆరోగ్యం అందించుటకు ఆరోగ్య సురక్షను రూపొందించి ప్రతి ఒక్కరికి ఆరోగ్య కార్డును అందిస్తున్నారని దాని ద్వారా రూ.25లక్షల వరకు వైద్యఖర్చులను అందుకోవచ్చునని వివరించారు.ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష కార్డులను అందించారు.ఈ కార్యక్రమాల్లో కృష్ణారెడ్డితో పాటు చెర్లోపల్లి మావిళ్ళ పల్లి వెంకటేష్, రవికేశవ రెడ్డి,యుగంధర్‌రెడ్డి, వెంకటేష్, పసల కృష్ణయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

గంగ కాలువకు నీటి విడుదల

-ఈఈ సుబ్రమణ్యం

.తొట్టంబేడు, జనవరి 23 ప్రభాతవార్త

కండలేరు నుంచి తెలుగుగంగ కాలువకు నీటిని విడుదల చేసినట్లు తెలుగుగంగ ఈఈ సుబ్రమణ్యం ఓప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంటలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండడం తెలిసిందని దీంతో కండలేరు నుంచి తెలుగుగంగ కాలువకు నీటిని విడుదల చేశామన్నారు. ఇందులో భాగంగా రేణిగుంట ప్రజల దాహార్తిని తీర్చేందుకు 5క్యూసెక్కులు, తిరుపతి ప్రజల దాహార్తిని తీర్చేందుకు 40క్యూసెక్కులు, శ్రీకాళహస్తి ప్రజల దాహార్తిని తీర్చేందుకు 10 క్యూసెక్కులు విడుదల చేసినట్లు తెలిపారు. చెన్నైకు నీటిని విడుదల చేయలేదన్నారు. ముఖ్యంగా ప్రజల దాహార్తికోసమే నీటిని విడుదల చేశామని వివరించారు. నీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు

-ప్రత్యేక ప్రతిభావంతులకు మూడుచక్రాలసైకిళ్ళు పంపిణీ

.శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం నేత నారాలోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి, సతీమణి బొజ్జలరిషితారెడ్డిలు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్‌కటాచేసి సంబరాలు చేసుకుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిళ్ళను పంపిణీచేశారు. అనంతరం బొజ్జలసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడేరోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, చెంచయ్యనాయుడు,రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, రాష్ట్ర మహిళా నాయకురాలు రేణుకాదేవి, మిన్నల్‌రవి, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, ఉమేష్‌రావు, నెమళ్ళూరుసుబ్రమణ్యం, ప్రకాష్‌నాయుడు, పోలూరుశ్రీనివాసులురెడ్డి, రావిళ్ళమునిరాజనాయుడు, కాసరం రమేష్, గుర్రప్పశెట్టి, అస్మత్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, బషీర్, సుబ్బయ్య, వజ్రం కిషోర్, ఆర్కుగం, బాలాజీ, ఎంఎస్‌రెడ్డి, సురేష్, ధనంజయులు పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ

.తొట్టంబేడు, జనవరి 23 ప్రభాతవార్త

తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష ఆధ్వర్యంలో నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా బొజ్జలరిషితారెడ్డి విచ్చేశారు. ఈసందర్భంగా తొలుత శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని శివనాథపురంలో ఉన్న అమ్మ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆశ్రమ నిర్వాహకురాలు భూలక్ష్మి సారధ్యంలో పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీచేశారు. అనంతరం పెండ్లిమండపం వద్ద కేక్‌కటాచేసి పంపిణీచేశారు. 12వ వార్డులో అనారోగ్యంతో ఉన్న వాసుకు ఆస్పత్రి ఖర్చులకు బొజ్జల రిషితారెడ్డి ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం లోబావి సమీపంలో ఉన్న సాధు స్వయంభువుస్వామి ఆశ్రమంలో నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. రాష్ట్రాన్ని యువగళం నేత నారాలోకేష్ ముందుకు నడిపిస్తారన్నారు. ముఖ్యంగా పార్టీకి వెన్నెముక వంటి కార్యకర్తలకు నిధిని ఏర్పాటుచేసి ఇప్పటి వరకు రూ.130కోట్లుకు పైగా ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలను ఆదుకున్న వ్యక్తి ఒక్క నారాలోకేష్ అన్నారు.తెలుగు మహిళలు రేణుకాదేవి, సుమతి, అనిత, రమాదేవి, దుర్గా, ఊహ, జయశ్రీ, తులసి, ద్రాక్షాయని, రత్న, కుమారి, చంద్రమ్మ, అనూష, అమ్ములు, అమరావతమ్మపాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ఎస్వీయూ ఓఆర్ఐలో రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ జయంతి వేడుకలు

తిరుపతి (క్రీడా), జనవరి 23, ప్రభాతవార్త

అన్నమాచార్యులు సంకీర్తనలను స్వరపరచిన సంగీత ఖని, ప్రముఖ పరిశోధకులు స్వర్గీయ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ 131 జయంతిని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంచాలకులు డా. పిసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1950 - 57 మధ్య ప్రాచ్య పరిశోధన సంస్థలో రాళ్లపల్లి వారు పనిచేస్తూ అన్నమయ్య సంకీర్తనలకు రాగ, తాళ నిర్దేశం చేశారని, సారస్వతాలోకం వంటి గొప్ప విమర్శ గ్రంథాలను రాశారని, రేడియోకు ఆకాశవాణి నామకరణం చేశారని, ఎస్వీయూకి గౌరవ డాక్టరేట్ ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో డా. వెంకటేష్, డా. రాజశేఖర్, డా. విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్, సిద్ధయ్య, పరిశోధకులు యోగీశ్వర రావు, సంతోష్, నర్సి రెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విసి శ్రీకాంత్ రెడ్డిని సత్కరించిన జెన్ అకాడమి సభ్యులు

తిరుపతి క్రీడా, జనవరి 23, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకు నూతనంగా విచ్చేసిన ఉపకులపతి మనస్తత్వశాస్త్రం ఆచార్యులు డా. వి. శ్రీకాంత్ రెడ్డిని ఉపకులపతి బంగ్లాలో జెన్ అకాడమి కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, సభ్యులు నాగార్జున, శివకుమార్, క్రీడాకారులు సాదరంగా కలిసి దుశ్శాలువ కప్పి భగవద్గీత బహుకరించి అభినందనలు తెలిపారు. అనంతరం జెన్ అకాడమి కార్యదర్శి ఎస్‌వియు ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన చీనేపల్లి కిరణ్ కుమార్ క్రీడల గురించి శ్రీకాంత్ రెడ్డితో మాట్లాడుతూ ఎస్‌వియు క్రీడా మైదానంలో క్రీడాకారులకు సౌచాలయం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా మహిళల కోసం సౌచాలయాలు నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన విసి శ్రీకాంత్ రెడ్డి తప్పకుండా ఈ సమస్యను తీరుస్తామని అలాగే విశ్వవిద్యాలయం పరిధిలో కూడా మహిళల కోసం తగిన సౌచాలయాలు నిర్మిస్తామని మాటివ్వడం ఆనందదాయకమన్నారు.

మాక్ పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన

నిండ్ర,జనవరి 23 ప్రభాతవార్త :

చిత్తూరుజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మాక్ పోలింగ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా మండల విద్యాశాఖాధికారి వసుమతిదేవి మాట్లాడుతూ ఎన్నికలు ఏవిధంగా నిర్వహస్తారు అనే విషయంపై విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించినారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీధర్‌రాజు, యంపిడి ఓ అరుణ,డిప్యూటి తహాశీల్దారు నాగరాజు,ప్రధానోపాధ్యాయులు శివయ్య,ఉపాధ్యాయులు మధు,బాలు, కామేశ్వరరావు,మన్మధరావు,రాజేష్,వెంకటరమణ,సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నారాయణవనం, జనవరి 23 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం నారాయణ వనంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో లోకేష్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి కేక్‌కట్ చేశారు. అనంతరం స్వీట్లు చాక్‌లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి షణ్ముగం, కెఎస్‌రవి, కిలారి విజయకుమార్, కె వాసుదేవన్, కూల్‌డ్రింగ్స్ రమేష్, శరవణ, లోకయ్య,ఆలీ, లక్ష్మణన్, శేఖర్, ఐటిడిపి మండల ఇంచార్జీ నెమలి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగిరికోన లక్ష్మీ నరసింహుని సేవలో అంగన్‌వాడీ కార్యకర్తలు పూజలు

నారాయణవనం, జనవరి 23 ప్రభాతవార్త :

మండలంలోని వెంకటకృష్ణాపాలెం పంచాయతీ నాగిలేరు గ్రామ పరిధి అటవీ ప్రాంతంలో వెలసిన ప్రసిద్ధి పుణక్షేత్రం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహస్వామి వారిని నిరవదిక సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ తమ న్యాయమైనా కోర్కెల సాధనం కోసం సుమారు 50 రోజుల పాటు శాంతియుపత వాతావరణంలో నిరవదిక రిలే నిరాహారదీక్షలు చేసిన ముఖ్యమంత్రి కరుణించకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో తామంతా టిడిపి మద్దతు ఇస్తామన్నారు. అయితే బుధవారం నుంచి కష్ట మనస్సుతో విధులకు హాజరవుతామన్నారు. అనంతరం ఆలయ ట్రస్టు భోర్డు అంగన్‌వాడీ కార్యకర్తలు దర్శనంతో పాటు అన్నదానం అందించారు.

ఎరికంబట్టులో జగనన్న ఆరోగ్య సురక్ష-2ను డిఎంఅండ్‌హెచ్‌ఓ తనిఖీ

నారాయణవనం, జనవరి 23 ప్రభాతవార్త :

మండలంలోని ఎరికంబట్టు గ్రామంలోని సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య పరీక్షల కార్యక్రమా

మహిళలందరూ ధైర్యంగా ముందుకు వచ్చి పరీక్షలు చేసుకోవాలి

స్విమ్స్ ఆధ్వర్యంలో 150వ పింక్ బస్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఆర్కె రోజా

తిరుపతి టౌన్, జనవరి 23 ప్రభాతవార్త : స్విమ్స్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాలో మహిళల కోసం 150వ పింక్ బస్ సూపర్‌స్పెషాలిటీ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరంను మంగళవారం మంత్రి ఆర్కె రోజా, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్‌వి కుమార్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. నాగరాజు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కె రోజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి సంబంధించి పింక్ బస్ ద్వారా తొలి వైద్య శిబిరాన్ని నగరి నియోజకవర్గంలో, 150వ వైద్య శిబిరాన్ని వడమాలపేట మండలం టిసి అగ్రహారంలో నిర్వహించామని తెలిపారు. ఇప్పటి వరకు నగరి నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు, ఐదు మండలాల్లో 12 సార్లు పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. వడమాలపేటలో 150వ పింక్ బస్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఇప్పటి వరకు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, జిల్లాల్లో దాదాపు 13 వేల మందికి క్యాన్సర్ నిర్ధారణ చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే రాజ్యసభ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మరొక పింక్ బస్‌ను విరాళంగా ఇచ్చారని భవిష్యత్తులో రెండు బస్సులతో క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలను విస్తృతంగా నిర్వహిస్తారని తెలిపారు. కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా వుంటేనే కుటుంబం సంతోషంగా వుంటుందని మహిళలు ఆరోగ్యంగా ఉండడం దేశాభివృద్ధికి చాలా కీలకం అనే సందేశాన్ని ఇచ్చారు. స్విమ్స్ డైరెక్టర్, వైస్ చాన్స్‌లర్ డా. ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ వడమాలపేటలో పింక్ బస్ 150 క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా వుందని, ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని క్యాన్సర్ వ్యాధిని మొదట దశలో గుర్తించడం నివారణ సాధ్యమని స్విమ్స్‌లో అన్ని రకాల క్యాన్సర్లకు మెడికల్, సర్జికల్, రేడియేషన్, అంకాలజీ విభాగాలతో రాష్ట్రం లోనే గుర్తింపు పొందిన హాస్పిటల్‌గా అందరికి వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పేదల కొరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా అందిస్తున్నా మని మహిళలందరూ ధైర్యంగా ముందుకు వచ్చి పరీక్షలు పింక్ బస్ ద్వారా చేయించుకోవాలని తెలియజేసారు. టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఇప్పటి వరకు దాదాపు 13 వేల మంది మహిళలకు పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ అవగాహనా పుస్తకాలను క్యాంపుకు విచ్చేసిన మహిళలకు అందించడం జరిగింది. ఈ క్యాంపు నందు 80 మంది మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బయో నోడల్ ఆఫీసర్ డా. ఎం. లలిత్, మెడికల్ ఆఫీసర్ డా. స్రవంతి, రేడియాలజీ డా. పూజ, శీవలీల, ఎడిపిఆర్ వి. రాజశేఖర్, సీనియర్ ఆర్టిస్టు నాగరాజు, ఎంఎస్‌డబ్ల్యూ, పిఆర్‌ఓ, కార్యాలయ సిబ్బంది, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

సదుం,జనవరి 23 ప్రభాతవార్త: మండలపరిధిలోని మతుకువారిపల్లెలోని సీతారామాంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం సీతారాములకల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం సీతారామచంద్ర స్వామి వార్లకు కల్యాణం జరిపించారు.కోలాటాలు చెక్క భజనలు మధ్యగ్రామంలో సందడితో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు మతుకువారిపల్లె శివాలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు.

వెయ్ రావెయ్ కోలాటకు దరువెయ్...!

-కొండపై అడుగేసిన జానపదం

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 23 ప్రభాతవార్త: శక్తిక్షేత్రం బోయకొండపై జానపదం ఉట్టిపడేలా కోలాటలు, భజన పాటలు నిర్వ హించారు. ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాల మేరకుకొండపై కొత్తపల్లిరెడ్డెప్ప బృందం కోలాటలు, భజనపాటలతో ఉర్రూతలూగిం చింది. భజనకు తగ్గట్టుగా చిందులేస్తూ భక్తులను ఆకట్టుకున్నారు.ఆలయ ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఈఓ చంద్రమౌళి, అధికార సిబ్బంది సేవలందించారు.

గణనాధుని సేవలో ప్రముఖులు

కాణిపాకం, జనవరి 23 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని రాష్ట్ర గొర్రెలు, మేకలు, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రకాశం యాదవ్, కార్పొరేషన్ సభ్యులతో కలసి మంగళవారం దర్శించుకున్నారు.ఆయనకు ఆలయ ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి అర్చకులు స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

సంగీత నృత్యమ్యూజియంగా...టిటిడి పాత పరిపాలన భవనం

-టిటిడి జెఈఓ సదాభార్గవి

తిరుపతి,జనవరి 23ప్రభాతవార్త: భారతీయ పురాతన సంస్కృతి సాంప్రదాయాలైన సంగీత, నృత్య కళలను భవిష్యత్ తరాలకు అందించాలని టిటిడి జెఈఓ సదాభార్గవి పిలుపునిచ్చారు. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం వెనుక ఉన్న పాత టిటిడి పరిపాలన భవనంలో సంగీత, నృత్య మ్యూజియం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎస్వీసంగీత,నృత్యకళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 11కోట్ల రూపాయలతో నూతన హాస్టల్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. మంగళవారం ఆమె సంగీతనృత్య కళాశాలను సందర్శించారు. త్వరలో కళాశాలలో వజ్రోత్సవాలు వారం రోజులపాటు జరపనున్నా మన్నారు. సంగీతం, నృత్యం అతికష్టమైన మనసుకు దగ్గరగా ఉన్న విద్యఅని చెప్పారు. ఎంతో చరిత్ర ఉన్న సంగీత నృత్య కళాశాల విశ్వవిద్యాలయం స్థాయికి చేరుకోవడానికి అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఎస్వీడోలు,నాదస్వరం పాఠశాలలో ఆరుసంవత్సరాల డిప్లమో కోర్సు పూర్తిచేసిన 19మంది విద్యార్థులకు లక్షరూపాయలు గౌరవ పారితోషికాన్ని జెఈఓ సదాభార్గవి విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సిఏఓ శేషశైలేంద్ర, డిఈఓ భాస్కర్‌రెడ్డి, సంగీత కళాశాల ప్రిన్సిపల్ ఉమాముద్దుబాల,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినీ దర్శకుడు రాహుకేతుదోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుపుకునే రాహుకేతు దోష నివారణ పూజలకు ఎనలేని గుర్తింపు వస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాహుకాల సమయంలో ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు ఎస్ వి కృష్ణారెడ్డి ప్రత్యేకంగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆయన ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ఇక్కడ నిర్వహించే రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు.వెంటనే అధికారులు ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాట్లు చేసారు. పూజల అనంతరం ఆయనకు స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. అలాగే గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలనుఅ ందించారు.ఆయనకు ఏర్పాట్లును ఎఇఓ సతీష్‌మాలిక్ పర్యవేక్షించారు.

వరసిద్ధుని దర్శించుకున్న మాజీ మంత్రి కన్నా

కాణిపాకం, జనవరి 19 ప్రభాతవార్త: మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం కుటుంబ సమేతంగా కాణి పాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఆయన వెంట టెంపుల్ ఇన్‌స్పెక్టర్ విష్ణేష్ తదితరులు పాల్గొన్నారు.

యువగళంతో టిడిపికి ఆదరణ పెరిగింది : విజయ్‌బాబు

పుత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త :తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్రతో రాష్ట్రంలో టిడిపికి ఆదరణ పెరిగిందని ఆ పార్టీ నగరి నియోజకవర్గ నాయకుడు పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. మంగళవారం ఎం.బి.రోడ్డులో వున్న తన కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ నాయకత్వంలో పార్టీతో పాటు రాష్ట్రం కూడా పురోభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి అందరికీ పంచిపె ట్టారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రవినాయుడు, మాజీ ఎంపిటిసి ధనపాల్, సూపర్‌బజార్ ఛైర్మన్ చంద్ర యాదవ్, వైస్ ఛైర్మన్ రమేష్‌నాయుడు,టిఎన్‌టియుసి నాయకుడు అరవ ప్రకాశ్, ఇంకా వంశి, అప్పయ్య, రవియాదవ్, ముని తదితరులు పాల్గొన్నారు.

నగరిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నగరి, జనవరి 23 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నగరిలో జరిగిన జన్మదిన వేడుకలునగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది. మంగళవారం లోకేష్‌జన్మదిన కేక్ ఏర్పాటు చేసి కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ఆయన మాట్లాడుతూ అవమానాలను అవకాశాలుగా మలుచుకుని చరిత్రచెక్కిన శిల్పం మన యువనేత నారా లోకేష్ అన్నారు. కార్యకర్తల్లో ధైర్యం నింపి ముందుకు నడిపించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌కి నగరి ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ దుర్మార్గాలపై గళమెత్తి యువగళంగా తన దారిని ప్రజాగళంగా మార్చుకున్న యువనేత అన్నారు. టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరాల ద్వారా 25 వేల మంది యువ నాయకులను తయారు చేసిన కార్యక్రమం రూపకర్త అన్నారు. 30 ఏళ్ళ వయసులోనే ముఖ్యమైన 3 శాఖల మంత్రిగా చేసిన కృషికి జాతీయ, అంతర్జాతీయ, స్కోచ్ అవార్డులు దక్కాయన్నారు. ఎన్నో మాటలు ఇంకెన్నో అవమానాలు అన్ని దాటి తన సమర్థతతోనే సమాధానం చెప్పి అధికార పార్టీ నేతల నోళ్లు మూయించిన మన లోకేష్ అని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పౌరులకు ఓటు హక్కు ఆయుధం

- జిల్లా ఇంటర్మీడియేట్ వృత్తి విద్యాధికారి మౌలా

చిత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త: ఓటు హక్కు పౌరులకు ఆయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని దేశం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడానికి కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియేట్ వృత్తి విద్యాధికారి మౌలా పేర్కొన్నారు. చిత్తూరు బిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులతో మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుమన్, మురళీకృష్ణ, నాగవల్లి, చాముండేశ్వరి, ఎలుమలై, చైతన్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కాణిపాకంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కాణిపాకం, జనవరి 23 ప్రభాతవార్త: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను మంగళవారం కాణిపాకంలో ఘనంగా నిర్వహించారు, పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీఐరాలమండల అధ్యక్షుడు వడ్లపాటి గిరిధర్‌బాబు, కాణిపాకం దేవస్థానం పాలకమండలి మాజీ ఛైర్మన్ మణినాయుడు మాజీ సర్పంచ్‌మధుసూదన్‌రావు,మాజీ జడ్పీటీసీ ఎం.లత, నాయకులు శేషాద్రినాయుడు, నరసింహులునాయుడు, హేమాద్రిలతో పాటు నాయకులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో...

నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను మంగళవారం తవణంపల్లెలో ఘనంగా నిర్వహించారు,డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో భారీ కేక్‌కట్ చేశారు. అనంతరం తెల్లగుండ్లపల్లెకు చెందిన మోహన్‌నాయుడు, మాధవి దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ పరిశీలకులు బొమ్మన శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధిడాక్టర్ సప్తగిరి ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షుడు దిలీప్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మధుకుమార్, మాజీ జడ్పీటీసీలు కోదండయ్య, వెంకటేష్ చౌదరి, నాయకులునునీల్‌కుమార్ చౌదరి, షబ్బీర్‌బాషా, శరవణ,గోపియాదవ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ శిబిరంలో సంబరాలు

రేణిగుంట, జనవరి 23 ప్రభాతవార్త: ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో గత 43 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు మంగళవారం సమ్మె విరమించి శిబిరంలో సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం డిమాండ్లను ఒప్పుకున్న నేపథ్యంలో వారు ఒకరికొకరు మిఠాయి పంచుకుని, బాణసంచా పేల్చి, రేణిగుంట పురవీధుల్లో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శులు హరినాథ్, కరిముల్లా, అధ్యక్షులు నరసింహారెడ్డి, ఏర్పేడు మండల కార్యదర్శి కరి ముల్లా, రంగయ్య, కేవీపీఎస్ మండల కార్యదర్శి సెల్వరాజ్, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకట రమణ, మాజీ వార్డు సభ్యులు ఈశ్వరమ్మ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కార్తీక్, నంది పాలిమర్స్ యూనియన్ కార్యదర్శి రామిరెడ్డి, ఆవాజ్ సంఘం నాయకులు దిలీప్ బాషా, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ధనమ్మ, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ లీడర్లు విజయలక్ష్మి, అంబికా, పార్వతి, లక్ష్మి, ప్రభావతి, పాండు రంగమ్మ, శాంత, గీత, లక్ష్మమ్మ, నిర్మల, పుష్పలత, సుజాత, లావణ్య, ఉష, సుమ, ఐఎఫ్‌టీయూ కార్యదర్శి రాధమ్మ, విజయ, భారతి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో వెలుగు నింపుతున్న ఆసరా పథకం

జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

వెంకటగిరి, జనవరి 23 ప్రభాతవార్త : పొదుపు సంఘాల వారు ప్రభుత్వం ఇస్తున్న రుణాలను తీసుకొని సద్వినియోం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో నాలుగో విడత ఆసర పథకం రుణ మాఫీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 485 కోట్ల రూపాయిల ద్వాక్రా రుణాలను జిల్లాలో మాఫీ చేసినట్లు తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అందరి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ద్వాక్రా సంఘాల మహిళల సమస్యలను కూడా తెలుసుకొని సిఎం రుణమాఫీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర కమ్యూనిటీ బోర్డు డెవలప్మెంట్ ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతికి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలని నాలుగో విడత కూడా ఆసరా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ద్వాక్రా సంఘాల రుణమాఫీ చేసి అందరూ ఆనందించాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. డిఆర్‌డిఏ పిడి జ్యోతి, మెప్మా పిడి రాధమ్మ, ఎల్డిఎం సుభాష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలయ్య, ఉమామహేశ్వరి, కమిషనర్ వెంకటరామయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

యువత ఆధ్వర్యంలో లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

గూడూరు, జనవరి 23 ప్రభాతవార్త : జాతీయ ప్రధాన కార్యదర్శి, యువదళపతి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో యువత, నాయకులు మధ్య భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, గూడూరు పట్టణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, కార్యదర్శి గుండాల భారతి, పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు మువ్వా చరణ్, పార్లమెంట్ యువత సభ్యులు కళ్యాణ్, వేముల సునీల్, గుండాల సందీప్, పురణి దయాకర్, వెంకటసాయి, శ్రీకాంత్, పార్వతయ్య, టిఎన్‌ఎస్‌ఎఫ్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిట్టమూరులో ముగిసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

చిట్టమూరు, జనవరి 23 ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం చిట్టమూరులో ముగిసింది. జక్కనివానిపల్లి, పల్లంపర్తి పంచాయతీల్లో మండల బిజెపి అధ్యక్షులు దువ్వూరు శరత్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పదేళ్ల కాలంలో తీసుకొచ్చిన కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులతో పాటు మండలంలోని 17 శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అనంతరం వరి పంటలకు పిచికారి చేసే డ్రోన్ ప్రదర్శించారు. ఈ నెల 12వ తేదీ నుంచి జరిగిన కార్యక్రమంలో ప్రజలు పండుగలను కూడా పక్కనపెట్టి కేంద్రప్రభుత్వ పథకాలను శ్రద్ధగా తెలుసుకున్నారని శరత్‌చంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమవంతు పాత్ర పోషించిన ఎంపిడిఓ షాలెట్, ఇఓపిఆర్‌డి మనోహర్‌గౌడ్, ఆయా పంచాయతీల కార్యదర్శులకు ధన్యవాదాలు తెలియజేశారు.

సంక్షేమ పథకాలు పక్కా అమలుకు కార్యాచరణ

చిత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి సిఎంగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేయడానికి పూనుకొంటామని మాజీ మేయర్‌కఠారి హేమలత, తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, చంద్రప్రకాష్, గురుజాల జగన్మోహన్‌నాయుడు, సిఆర్ రాజన్‌లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు నేతృత్వంలో పార్టీ సీనియర్ నాయకులు డికె బద్రీనారాయణతో కలిసిఈ కార్యక్రమం నిర్వ హించారు.జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నాయకులు రాజశేఖర్, సుబ్రమణ్యంనాయుడు, శశికర్‌బాబు, రాజేష్, ఈశ్వర్, మంజు, కంద, దేవరాజునాయుడు, మేషక్, ప్రభుతేజ, దుర్గచౌదరి, సుబ్రి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తాం - అమరనాథ్‌రెడ్డి

వి.కోట, జనవరి 23 ప్రభాతవార్త : వెనుకబడిన తరగతులకు అండగా ఉంటున్న తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తామని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వి.కోటలోని ఓ కళ్యాణమండపంలో జయహోబిసి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. బిసిల అభివృద్ధికి పాటుపడుతున్న పార్టీ తెదేపానేనన్నారు. ఎన్నికల్లో బిసి కులాలు ఏకమై వైకాపాను మట్టికరిపించాలని కోరారు. అంతకుముందు పట్టణంలో బిసిలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు రంగనాథ్, రామచంద్రనాయుడు, నాగభూషణం, చౌడప్ప, ఈశ్వర్, సోము, సురేష్, సుబ్బన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్సీ డా॥ కంచర్ల రక్తదానం..
-ఆలయాల్లో పూజలు..పాలాభిషేకం !

కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త : నారా లోకేష్ జన్మదిన వేడుకలను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌అధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా పార్టీ కార్యాల యంలో రక్తదాన శిబిరంఏర్పాటుచేయగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల రక్తదానం చేశారు. స్థానిక బైపాస్ రోడ్‌లో ఏర్పాటుచేసిన నారా లోకేష్ భారీ కటౌట్‌కు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల క్రేన్ ఎక్కి లోకేష్ కటౌట్‌ను ముద్దాడి పాలాభిషేకం చేశారు. కుప్పం బస్టాండులో అన్నక్యాంటీన్ ద్వారా అన్నదానం జరిపారు. కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, నేతలు రాజ్‌కుమార్, ప్రేమ్ కుమార్, సాంబశివం,సత్యేంద్రశేఖర్, శాంతారాం, కాణిపాకం వెంకటేష్, ఆర్‌ఆర్ రవి, మంజు, ఆర్ముగం, రవి,నబీ ఉల్లా,నాను, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము,సెల్వరాజ్, వేలు, జాకీర్, ప్రతాప్, మణి, మురళి, వెంకీ, అప్పు, రమేష్,రవినాయక్, సతీష్, జనసేన డా॥ నరేష్,ఈశ్వర్, తిరుమగళ్, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం : రామకుప్పంలో తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను దేశం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. బందార్లపల్లి క్రాస్ వద్ద భారీ కేక్ కట్ చేసి పంచారు. నారా లోకేష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు.కార్యక్రమంలో నేతలు మునస్వామి, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, నరసింహులు, చలపతి, ప ట్ర నారాయణ, రామూర్తి, నందారెడ్డి, విశ్వనాథ్, వెంకటాచలం , సుబ్రి, బాలరాజు, మంజు, సతీష్, అవినాష్, వెంకటరమణ, ఆదిల్, సురేష్ పాల్గొన్నారు.